# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేది : 27 ఏప్రిల్, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : వలస కూలీలను వారి వారి స్వగ్రామాలకు పంపేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ...**

**ఆర్యా!**

రాష్ట్రంలో కరోనా లాక్‌డౌన్ నేపథ్యంలో పటిష్టంగా అమలవుతున్న తరుణంలో ఎవరైనా అత్యవసర పనులపై ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్ళేందుకు తగిన కారణాలు, ఆధారాలు చూపించి దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాలని ఈ–పాస్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు గౌ॥ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు వారు తెలియజేసి ఉన్నారు.

వలస కూలీలు గత నెల రోజులుగా నానా అగచాట్లకు గురవుతున్నారు. ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకున్నా వారికి అరా కొర అవసరాలే తీరుతున్నాయి. కొందరు అనారోగ్యానికి కూడా గురవుతున్నారు.

ఈ నేపథ్యంలో ఏదో కొద్దిమందికి పాస్‌లు ఇవ్వడం కాకుండా రాష్ట్రంలో ఎక్కడికక్కడ వలస కూలీలు అందర్నీ ప్రభుత్వమే ఉచిత రవాణా సౌకర్యం ఏర్పాటు చేసి వారి వారి స్వగ్రామాలకు పంపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి